కర్షకుల పండుగ ఏరువాక పౌర్ణమి

కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్

విశాలాంధ్ర-పార్వతీపురం/గరుగుబిల్లి: కర్షకులు, వారి కుటుంబాలపండుగ ఏరువాక పౌర్ణమిఅని, ప్రకృతిని, భూమిని గౌరవించడం దీనిముఖ్య ఉద్దేశ్యమని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ తెలిపారు. ప్రతి ఏడాది జ్యేష్ఠ శుద్ధ పౌర్ణమిని ఏరువాక పౌర్ణమిగా జరుపుకోవడం సంప్రదాయంగా వస్తుందని గుర్తుచేశారు. బుధవారం ఉదయం గరుగుబిల్లి మండలంలోని దత్తివలస గ్రామంలో ఏరువాక పౌర్ణమి కార్యక్రమంను వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో జరిగింది. ఈనేపథ్యంలో పొలంలో దుక్కి దున్ని ఏరువాక కార్యక్రమాన్ని కలెక్టర్ లాంఛనంగా ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షఋతువు ఆరంభంలో తొలకరి చినుకు కోసం ప్రార్థిస్తూ వర్షాలు సమృద్ధిగా కురిసి, పంటలు బాగా పండి, తద్వారా దేశం సుభిక్షంగా ఉండాలని రైతులు కోరుకుంటారని తెలిపారు. రైతులు వ్యవసాయ పనులు ప్రారంభించడానికి ముందు భూమి పూజ చేస్తారని, నాగలి, ఎద్దులు మరియు ఇతర సేద్యానికి సంబంధించిన పనిముట్లను పూజిస్తారని కలెక్టర్ తెలిపారు. ఇది వ్యవసాయం మరియు ప్రకృతి మధ్య సంబంధాన్ని గుర్తుచేస్తుందని అన్నారు. ఈ రోజు భూమిని మరియు ప్రకృతిని గౌరవించడం ద్వారా రైతులకు మరియు సమాజానికి ఒక మంచి సంకేతం ఇస్తారని కలెక్టర్ వివరించారు. ఈ సందర్భంగా లాభాదాయకమైన, తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు వచ్చే పంటల పట్ల రైతులకు అవగాహన కల్పించారు. ఈ ఏడాది అధిక దిగుబడితో రైతులు, వారి కుటుంబాలు సుభిక్షంగా ఉండాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. అనంతరం రైతులకు విత్తనాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి కె.రాబర్ట్ పాల్, ఏడీలు,ఇతర వ్యవసాయ అధికారులు, సచివాలయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

ఆశ్రమ పాఠశాలలు పునఃప్రారంభానికి సర్వం సిద్ధం

విశాలాంధ్ర-సీతంపేట: ఐటిడిఏ పరిధిలో ఆశ్రమ పాఠశాలలు మరియు గురుకుల పాఠశాలలు నేటి నుండి 2025 -26 విద్యాసంవత్సరానికి గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల సిబ్బంది తరగతి గదులను, పాఠశాల ఆవరణను, డార్మెటరీని, వంట గదులను, వాటర్ ట్యాంకులను, ఆర్‌ఓ ప్లాంట్ ను శుభ్రపరిచి పాఠశాలను సిద్ధం చేసినట్లు డీడీ అన్నదొర ఒక ప్రకటనలో తెలిపారు. ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి ఆదేశాల మేరకు అన్ని పాఠశాలల్లో అన్ని గదులను శుభ్రం చేసి విద్యార్థుల కోసం సిద్ధం చేసినట్లు తెలిపారు.పాఠశాలలో విద్యార్థులు ప్రవేశానికి ఉపాధ్యాయులు ప్రధానోపా ధ్యాయులు ఫోన్ ద్వారా గ్రామ సందర్శన ద్వారా విద్యార్థులకు తెలియజేశారు.ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి సి.యశ్వంత్ కుమార్ రెడ్డి ప్రధానోపాధ్యాయులతో ఇటీవల సమావేశాలు జరిపి విద్యా సంస్థలలో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించారు. పాఠశాలలు పండగ వాతావరణంలో పునఃప్రారంభించాలని తెలియజేసారు. 191 జిపిఎస్ పాఠశాలలు, 47 ఆశ్రమ పాఠశాలలు, 10 గురుకులాలను సిద్ధపరిచారు. విద్యార్థులు పాఠశాలలకు త్వరగా హాజరు కావలసిందిగా కోరారు.

ఆర్టీసీ డిఎం బదిలీ

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: స్థానిక ఆర్టీసీ డిపోలో డిపో మేనేజర్ గా విధులు నిర్వహిస్తున్న ఈ ఎస్ కె దుర్గకు విశాఖపట్నం మధురవాడ డిపో మేనేజర్ గా బదిలీ చేస్తూ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు.ఈమె గతంలో డోన్ ఆర్టీసీ డిపో నుంచి బదిలీపై ఇక్కడికి వచ్చి సుమారు మూడు సంవత్సరాల కాలం డిపో మేనేజర్ గా విధులు నిర్వహించారు.అలాగే ఈడిపోలో అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్ గా విధులు నిర్వహిస్తున్న సుమిత్రకు విజనగరం డిపోకి బదిలీ జరిగింది. ఈమె గతంలో విజయనగరం జిల్లా నుంచి ఇక్కడకు బదిలీపై వచ్చి సుమారు మూడు సంవత్సరాల కాలం ఇక్కడ విధులు నిర్వహించారు. పాలకొండ డిపోలో విధులు నిర్వహిస్తున్న అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్ లక్ష్మణరావు ఇక్కడికి బదిలీ పై రానున్నారు.

నేడు ఉచిత మెగా వైద్య శిబిరం

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: నేడు మండలంలోని బాలగొడబ గ్రామంలో శ్రీకాకుళం జిల్లా రాగోలు ప్రాంతానికి చెందిన జేమ్స్ ఆసుపత్రి యాజమాన్యం సహకారంతో కమ్యూనిటీ పారామెడికల్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించడం జరుగుతుందని పి.ఎం.పి అసోసియేషన్ ఆఫ్ ఇండియా పార్వతీపురం మన్యం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నాగిరెడ్డి సింహాచలం,నడిమింటి గోపాలనాయుడు తెలిపారు. ఈ వైద్య శిబిరంలో అన్ని రకాల వ్యాధులకు తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని అవసరమైన రోగులకు మందులు ఉచితంగా సరఫరా చేయబడునని అన్నారు. కావున ఈ అవకాశాన్ని ఈ ప్రాంత ప్రజలు సద్వినియోగపరుచుకోవాలని కోరారు.

మన్యంలో మలేరియా జ్వరాలు ఉధృతి

అత్యవసర వైద్యసేవలు అందించి ప్రజలు ప్రాణాలు కాపాడాలి

విశాలాంధ్ర-సీతంపేట: మన్యం ప్రాంతంలో భారీగా పెరుగుతున్న మలేరి యా జ్వరాలతో మరణాలు కూడా జరిగే అవకాశం ఉంది. ప్రతి గిరిజన గ్రామంలో మలేరియా స్ప్రేయింగ్ నిర్వహించాలని, ప్రజల ప్రాణాలు కాపాడాలని, ఆరోగ్య కార్యకర్తల సంఘం నాయకుడు బిడ్డిక. రామ్మోహన రావు తెలిపారు. అదే విధంగా పాఠశాలలు పునః ప్రారంభమవుతున్న తరుణంలో గిరిజన సంక్షేమ శాఖ మంత్రి ఆశ్రమ స్కూల్స్ లో, పోస్ట్ మెట్రిక్ లో ఏఎన్‌ఎంలను నియమించే విధంగా చర్యలు తీసుకోవాలని, గిరిజన శాఖ మంత్రి హామీ ఇచ్చిన ప్రకారం మొదటి సంతకం, మొదటి ఫైల్ పైన పెట్టారు. అ ఫైల్ ఇంతవరకు కార్య రూపం దాల్చలేదు, స్కూల్స్ ఓపెన్ అయ్యాయి ఆరోగ్య కార్యకర్తలు ను నియమించాలని, గిరిజన విద్యార్థులకు ఆరోగ్య రక్షణ కల్పించాలని, ఆరోగ్య కార్యకర్తల సంఘం నాయకుడు బిడ్డిక రామ్మోహన్రావు పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు.

104 వాహనాన్ని తనిఖీ చేసిన జిల్లా మేనేజర్

విశాలాంధ్ర-సీతానగరం: మండలంలోని చినభోగిలి గ్రామములో104 సేవలను జిల్లా మేనేజర్ కృష్ణ బుధవారం నాడు ఆకస్మిక తనిఖీ చేశారు. గ్రామస్తులకు 104 సేవల గూర్చి అడిగి తెలుసుకున్నారు, 104వాహనంలో రికార్డులు , మందులు, వాహన పరిశుభ్రత, సిబ్బంది చేస్తున సేవలు గూర్చి పరిశీలించి ఆరాతీశారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో 104సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో 104 సిబ్బంది ఈశ్వరరావు ప్రసాద్ పాల్గొన్నారు.

అసమర్థ ఇంచార్జ్ డిఈఓను సస్పెండ్ చేయాలి

ఎఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి రవికుమార్ డిమాండ్

విశాలాంధ్ర-బెలగాం : అసమర్థ ఇంచార్జ్ డిఈఓను సస్పెండ్ చేయాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఎఐఎస్ఎఫ్) పార్వతీపురం మన్యం జిల్లా ప్రధాన కార్యదర్శి బి. రవికుమార్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్పొరేట్ విద్యాసంస్థల్లో అక్షరాలతో లక్షల వ్యాపారం జరుగుతుందని, పుస్తకాలు, యూనిఫామ్, బెల్ట్, పేరుతో విద్యార్థుల తల్లిదండ్రుల జేబులు ఖాళీ చేస్తుంటే ఎఐఎస్ఎఫ్ నాయకులు వెళ్లి అక్రమాలను అడ్డుకొని విద్యాశాఖ అధికారులకు సమాచారం ఇస్తే విద్యాశాఖ అధికారులు నుంచి ఎటువంటి స్పందన లేదన్నారు. కార్పొ రేట్ కబంధహస్తాల్లో జిల్లా విద్యాశాఖ అధికారులు ఉన్నారా అని ఆయన ప్రశ్నించారు. జిల్లాలో కొన్ని విద్యాసంస్థలు ప్రభుత్వ అనుమతులు లేకుండా అడ్మిషన్లు చేస్తుంటే విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడుతుంటే ఇది విద్యాశాఖ అధికారులు ప్రోత్సహించడమేనా అని ప్రశ్నించారు. పేద విద్యార్థుల పక్షాన ఉండవలసిన అధికారులు కార్పొరేట్ కబంధహస్తాల్లో ఉండడం చాలా బాధాకరమన్నారు. తక్షణమే నిర్లక్ష్యంగా ఉన్న అధికారులను సస్పెండ్ చేయాలని కోరారు. లేనియెడల సోమవారం కలెక్టర్ ఆఫీస్ వద్ద ధర్నా నిర్వహిస్తామని పిలుపునిచ్చారు.

విద్యతోనే ఉజ్వల భవిష్యత్

రెండవ అదనపు జిల్లా జడ్జి దామోదరరావు

విశాలాంధ్ర-బెలగాం : విద్యతోనే పిల్లలకు ఉజ్వల భవిష్యత్ సాధ్యమౌతుందని పార్వతీపురం రెండవ అదనపు జిల్లా జడ్జి ఎస్. దామోదరరావు అన్నారు. మంగళవారం జిల్లా కోర్టు ఆవరణలో నేషనల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ (నల్సా) ఆధ్వర్యంలో లీగల్ సర్వీసెస్ చైల్డ్ ఫ్రెండ్లీ స్కీంలో భాగంగా మండల విద్యా శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. సమావేశానికి పార్వతీపురం, గరుగుబిల్లి, జియ్యమ్మవలస, కొమరాడ మండల విద్యా శాఖ అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా జడ్జి మాట్లాడుతూ విద్యార్థుల్లో చదువు పట్ల ఆసక్తి, ఉత్సాహం కలిగించాల్సిన భాద్యత ఉపాధ్యాయులదే అని అన్నారు. బడికి రాని బడి ఈడు పిల్లల తల్లిదండ్రులతో సంప్రదించి వారిని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునేలా ప్రోత్సహించాలని సూచించారు. ఆర్థిక పరిస్థితుల వల్ల చదువును మధ్యలో ఆపేసిన పిల్లలకు మళ్ళీ చదువుకునేలా వారిలో అవగాహనా కలిగించాలని పేర్కొన్నారు. చదువుకునే విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని జడ్జి తెలిపారు. మధ్యాహ్న భోజన పథకంలో మెనూను పాటించాలని, వారికి పౌష్టికాహారం అందించాలని జడ్జి అన్నారు. చదువుకు జాతి, లింగం, భాష, మతంతో సంబంధం లేకుండా పిల్లలు శారీరకంగా, మానసికంగా, నైతికంగా, ఆధ్యాత్మికంగా, సామాజికంగా ఆరోగ్యకరమైన పరిస్థితులలో పెరగాలని సూచించారు. విద్యతో పాటు ఆటపాటలు, సంస్కృతిక కార్యక్రమాల కొరకు కొంత సమయాన్ని విద్యార్థుల కోసం కేటాయించాలన్నారు. అప్పుడే వారికి చదువు పట్ల ఆసక్తి పెరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో లోక్ అదాలత్ సభ్యులు టి. జోగారావు, బి. సత్యనారాయణ, ఎజిపి, అడ్వకేట్ యం. వెంకటరమణ, పిఎల్వీలు, నల్సా సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పిల్లలు తల్లిదండ్రులతో అవగాహన కల్పించాలి

అంగన్వాడి పిలుస్తోంది' కార్యక్రమంలో భాగంగా ర్యాలీ

విశాలాంధ్ర-పాచిపెంట :మండల కేంద్రమైన పాచిపెంట హరిజన వీధి లో పిల్లలు, తల్లులతో అంగన్వాడీ పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా పాచిపెంట ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ బి అనంతలక్ష్మి మాట్లాడుతూ మూడు సంవత్సరాలు నిండిన పిల్లలను అంగన్వాడీ కేంద్రాల్లో చేర్పించి పౌష్టికాహారం అందించే విధంగా అంగన్వాడీ కార్యకర్తలు పిల్లలు తల్లిదండ్రులతో అవగాహన కల్పించాలని అన్నారు. మంచి పౌష్టికాహారంతో పాటు పూర్వ ప్రాథమిక విద్యను అందించడం పిల్లల భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తుందని ఆమె పిలుపునిచ్చారు ప్రతి ఒక్క పిల్లల తల్లిదండ్రులు అవగాహనతో తమ మూడేళ్ల నిండిన పిల్లలను అంగన్వాడీ కేంద్రాల్లో చేర్పించడం ద్వారా ఆటపాటలతో పాటు పూర్వ ప్రాథమిక విద్య నేర్చుకొని పిల్లల భవిష్యత్తుకు బంగారు బాటలు వేయడం జరుగుతుందని అన్నారు. అంగన్వాడీ కేంద్రాలలో అందించే ప్రీ స్కూల్ విద్య పిల్లలు భవిష్యత్తుకు మరింత పునాది అని అన్నారు తమ పిల్లలను అంగన్వాడీ కేంద్రాల్లో చేర్పించి నమోదు సంఖ్యను పెంచడం అంగనవాడి విద్య ప్రాముఖ్యతను తెలియజేశారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారం భాగ్యవంతులు ఇళ్లల్లో కూడా జ లభించదన్న విషయాన్ని పిల్లల తల్లిదండ్రులు గుర్తించుకోవాలని అన్నారు. అంగన్వాడీ కేంద్రాలు పేద విద్యార్థుల పాలిట వరం అని అన్నారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్స్ తో పాటు సెక్టార్ కార్యకర్తలు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు .

లోకేష్ సమావేశం

తనకు ఎంతోఉత్తేజాన్ని కల్పించింది

విశాలాంధ్ర-సీతానగరం: టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సోమవారం నాడు పార్వతీపురం నియోజకవర్గ క్రియాశీలక కార్యకర్తల సమావేశంలో తనకు పాల్గొనే అవకాశం రావడం,ఆయనతో సెల్ఫీ, ఫోటోలు తీసుకోవడం, ఆయన ప్రసంగం కార్యకర్తలైనతమకు ఎంతో ఉత్తేజాన్ని, ఉత్సాహాన్ని కల్పించినట్లు చిన్నారాయుడు పేట టిడిపికీలకనాయకుడు మర్రాపు సత్యనారాయణ తెలిపారు. టీడీపీపార్టీగూర్చి లోకేష్ తెలియజేసిన అంశాలు, మాటలు ప్రసంగము కార్యకర్తలను ఎంతగానో ఆకట్టుకున్నట్లు తెలిపారు. పార్టీకోసం ప్రతి ఒక్కరు కార్యకర్తగా ఉండి కష్టపడాలని ఆయన మాటల్లో తెలియజేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమం వలన ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్రకు నియోజకవర్గంలో మంచి పేరు వచ్చినట్లు తెలిపారు. లోకేష్ పర్యటన విజయవంతం కావడంలో ఎమ్మెల్యే విజయ్ చంద్ర కృషి ఎనలేనిదన్నారు. విజయ్‌చంద్ర ఆధ్వర్యంలో తామంతా కష్టపడి పని చేస్తున్నట్లు తెలిపారు.

రహదారిపై... రాజకీయం...!

– అల్లూరి జిల్లా కేంద్రం పాడేరు రోడ్డు విస్తరణ పనులు మళ్లీ మొదటికే..

–రాజకీయ ఒత్తిళ్లతో కుదింపు దిశగా రహదారి

విశాలాంధ్ర-పాడేరు: అల్లూరి సీతారామరాజు జిల్లా వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లో రోడ్ల విస్తరణ పనులు శరవేగంగా జరుగుతున్నా జిల్లా కేంద్రం పాడేరు లో మాత్రం రోడ్ల విస్తరణ పనులు రోజుకో మలుపు తిరుగుతోంది. జిల్లా ఏర్పడ్డప్పటి నుండి జిల్లా కలెక్టర్ లు గా పనిచేసినవారు పాడేరు జిల్లా కేంద్రంలో రోడ్లు విస్తరణ పనులు వేగవంతం చేయాలని గట్టి ప్రయత్నాలు చేస్తూ ఎంత ముందుకు వెళ్దాం అన్నా రహదారి విస్తరణకు నోచుకోలేదు. విస్తరణకు సంబంధించి అఘమేఘలుగా సర్వే చేస్తూ ముందుకు సాగే క్రమంలో ఏదో రకంగా అవరోధాలు ఏర్పడి రాజకీయ ఒత్తిడ్లు ఎక్కువై విస్తరణ పనులు జరగకుండా ఇన్నాళ్లు నత్తనడకన కొనసాగింది. కాగా ఇదివరకు సర్వోన్నత న్యాయ స్థానం రోడ్ల విస్తరణ పనులు 8 వారాల్లో పూర్తి చేయాలని ఇరు వైపుల ప్రభుత్వ, ఆర్ అండ్ బి స్థలాలు ఆక్రమణలు గుర్తించి 50ం50 అడుగుల చొప్పున విస్తరణ పనులు శరవేగంగా పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేసి ఉన్నపటికీ అల్లూరి జిల్లా కేంద్రంలో మాత్రం రోడ్ల విస్తరణ పనులు నత్తనడకన సాగుతున్నాయి. రాజకీయ ఒత్తిడ్లతో అధికార్లు సతమనతం అవుతూ ముందుకు సాగలేక పోతున్నారు. గిరిజన హక్కులు చట్టాలను కాలరాస్తూ ప్రధానంగా గిరిజనేతరుల పక్షాన అధికార తెలుగుదేశం పార్టీకి చెందిన మాజీ ఎమ్మెల్యే ఉన్నట్టు ఆరోపణలు ఉన్నాయి. ఆ మాజీ ఎమ్మెల్యే నేరుగా జిల్లా కలెక్టర్ పై మరింత ఒత్తిడి తీసుకువస్తూ, విస్తరణ రెండు వైపులా 50ం50 అడుగులు చేయడానికి అంగీకరించమని, జిల్లా కలెక్టర్‌ను సైతం బెదిరిస్తున్నట్టు పలువురు విమర్శిస్తున్నారు. అధికార పార్టీ నాయకుల ఒత్తిడి కి జిల్లా కలెక్టర్ తలొగ్గినట్టు గిరిజన సంఘాల నాయకులు ఆరోపిస్తున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు జిల్లా కలెక్టర్ 30ం30 వరకే రోడ్ల విస్తరణ పనులు చేపట్టాలని అధికార్లకు మౌలిక ఆదేశాలు జారీ చేసి నట్లు తెలుస్తుంది. దీంతో మాజీ ఎమ్మెల్యే వ్యవహార శైలి పై గిరిజన సంఘాలు, ప్రజా సంఘాలు, ఉపాధ్యాయ సంఘాలు నిరుద్యోగ యువకులు, దుమ్మెత్తి పోస్తున్నారు. పాడేరు ప్రస్తుత ఎమ్మెల్యే ఎం. విశ్వేశ్వరరాజు రోడ్డు విస్తరణకు పూర్తిగా మద్దతు పలుకుతున్నప్పటికీ, మాజీ ఎమ్మెల్యే ఒత్తిడికి తల్లొగ్గి అధికారులు రోడ్ల విస్తరణ పనులు కుదించడం పై గిరిజన నేతలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. పాడేరు పట్టణ ప్రజల కష్టాలు, సుదూర ప్రాంతాల్లో నుండి వస్తున పాడేరు కోస్తున్న పర్యాటకులు తాకిడి దృష్ట్యా, వి ఐ పి ల రాకపోకలు, తదితర అంశాలను దృష్టిలో పెట్టుకొని, ట్రాఫిక్ సమస్యను పరిష్కరించడానికి రోడ్డు విస్తరణ చేయాలని సూచిస్తున్నారు. ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లు పట్టించుకోకుండా 50ం50 అడుగుల కి రహదారి ఇరువైపులా విస్తరణ పనులు పూర్తి చేయాలని అన్ని రంగాల వారు కోరుతున్నారు. అధికార్లు ఈ ప్రాంతంలో శాశ్వతం కాదని, కానీ అభివృద్ధి చేసి వెళ్ళిపోయిన అధికార్లు గిరిజన ప్రజల గుండెల్లో చిరస్థాయిగా గుర్తుండి పోతారని వారు హితవు పలికారు. ఈ నేపథ్యంలో రహదారి విస్తరణ ఏ మేరకు జరుగుతుందని ఆసక్తికరంగా మారింది.

మూడో నమ్మకాలు, బాల్య వివాహాలపై హ్యూమన్ రైట్స్ అవగాహన

విశాలాంధ్ర -డుంబ్రిగుడ: మండలంలోని అరమ పంచాయితీ స్వర్ణగుడ గ్రామ గిరిజనులకు మూడవ నమ్మకాలు, బాల్య వివాహాలపై మానవ హక్కుల నేర నిరోధక సంఘం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు కృష్ణకుమారి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గిరిజనులతో ఆమె మాట్లాడుతూ మూడవ నమ్మకాలను నమ్మి వైద్యానికి దూరమై విలువైన ప్రాణాలు పోగొట్టుకుం టున్నారని చెప్పారు. జబ్బు జ్వరాలు వచ్చిన ఆయా గ్రామాల్లో ఉన్న సి ఎస్ డబ్ల్యు, ఆశా కార్యకర్తలను తెలియపరచి మందు మాకులు వినియోగిం చుకోవాలన్నారు. అప్పటికి తగ్గకపోతే తక్షణమే దగ్గరగా ఉన్న ఆరోగ్య కేంద్రాలకు ఆశ్రయించాలని చెప్పారు. మూడవ నమ్మకాలను నమ్మి నిర్లక్ష్యం చేస్తూ ఉండిపోవడం వల్ల ప్రాణాలు కోల్పోవాల్సిన పరిస్థితి ఉంటుందని చెప్పారు. ప్రతి ఒక్కరు మూడవ నమ్మకాలను విడిచిపెట్టి విలువైన ప్రాణాలను కాపాడుకోవాలని చెప్పారు. చదువుకునే విద్యార్థులకు మరింత చదివేందుకు తల్లితండ్రులు ప్రోత్సహించి నట్లయితే ఉన్నత శిఖరాలకు అధిరోహిస్తారని చెప్పారు. అర్థం తరంగా చదువుతున్న విద్యార్థులకు బాల్యవివాహం చేయటం వల్ల చదువుకు దూరం అవుతూ బంగారు భవిష్యత్తు పోగొట్టుకుంటారన్నారు. ఈ విషయంపై ప్రతి ఒక్కరు గమనించి మూడో నమ్మకాలు, బాల్యవివాహాలకు దూరంగా ఉండాలని ఆమె చెప్పారు.

పీహెచ్‌సీలో టీబీ ముక్తాభారత్ అభియాన్

విశాలాంధ్ర-హుకుంపేట: ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోగల గడ్డికించుమండ పంచాయితీ పరిధిలో గల సన్యాసమమ్మ పాలెం గ్రామం నందు టీబీ ముక్తాభారత్ అభియాన్ కార్యక్రమంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మోహన్ కృష్ణ క్షయ వ్యాధి గురించి మాట్లాడుతూ 60 సంవత్స రాలు పైబడిన షుగరు వ్యాధిగ్రస్తు లు ధూమపానం, మద్యపానం సేవించడం, రెండు వారాలకు మించి పైబడి దగ్గు ఉండడం, శరీర బరువు తగ్గడం, కఫం పరీక్షలు ప్రాథమిక వైద్య కేంద్రానికి వెళ్లి చేయించుకో వాలని ఆయన కోరారు.క్షయ వ్యాధిగ్రస్తుల యొక్క కుటుంబ సభ్యుల కు ఆ వ్యాధి క్షణాలు లేకపోయినా ఎక్స్ రే పరీ క్షలు ద్వారా టీబిని నిర్ధారించవ చ్చని ఆయన తెలపారు. ఈ కార్యక్ర మంలో టీబి సూపర్వైజ ర్ కే సదా నందం, ఎస్ టి ఎల్ ఎస్ నాగేశ్వర దొర, ఫీల్డ్ కోఆర్డినేటర్ ధనరాజ్ ఏ ఎం ల్ హెచ్ పి నిర్మల, హెల్త్ అసిస్టెం ట్ వీర్రాజ్ ,ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నిర్వాసితులు కోరుకొన్న చోట పునరావాసం కలిపించండి

విశాలాంధ్ర-వి.ఆర్.పురం: అల్లూరి సీతారామరాజు జిల్లా మండలంలోని వడ్డిగూడెం రాజుపేట చిన్నమట్ట పల్లి గ్రామపంచాయతీల లో ఉన్న గిరిజనేతర నిర్వాసితులకు కోరుకొన్న చోట పునరావాసం ఇవ్వాలని పోలవరం అడ్మిన్ స్టేవ్ కలక్టర్ అభిషేక్ ని కలసి బుధవారం నిర్వాసితుల తరఫున వినతపత్రం అందించారు. తూర్పు గోదావరి జిల్లా గోకవరం కోరుకొండ మండలాలలో పునరావాసం కల్పించాలని కోరారు.కలక్టర్ సానుకూలంగా స్పందించి న్యాయం చేస్తామని హామీ ఇవ్వటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బొడ్డు సత్యనారాయణ వడ్డాణపు.రాజారావు కడుపు.రమేష్, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పథకం అమలులో

జిల్లా అగ్రస్థానం

– రూ. 728 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు.

– కలెక్టర్ దినేష్ కుమార్

విశాలాంధ్ర బ్యూరో-పాడేరు: ఉపాధి హామీ పథకం అమలులో జిల్లా అగ్ర స్థానంలో నిలిచిందని జిల్లా కలెక్టర్ ఎ . ఎస్. దినేష్ కుమార్ అన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. బుధవారం కళాశాల మైదానంలో నిర్వహించిన డ్వామా ఆధ్వర్యంలో జూనియర్ సుపరిపాలన స్వర్ణాంధ్ర ప్రదేశ్ సమావేశంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. గిరిజన సంక్షేమం, ఎస్ ఎం ఐ, రహదారులు భవనాల శాఖ, డ్వామా విభాగాలలో రూ.728 కోట్ల పనులకు శంకు స్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో రూ.600 కోట్ల ఉపాధి హామీ పనుల షెల్ఫ్ సిద్ధం చేసామని చెప్పారు. 5.250 కోట్లతో భూములను అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. ఆయా భూముల్లో కాఫీ, మిరియాలు, రాజ్మా పంటలను సాగు చేయాలన్నారు. గత ఏడాది ఉపాధి శ్రామికులకు 65 శాతం పనులను కల్పించామన్నారు. ఈ ఏడాది జాబ్ కార్డుదారులకు 100 రోజులు పనిదినాలు కల్పించడానికి అన్ని విధాలు ప్రయత్నాలు జరుగుతున్నాయని అన్నారు. రాష్ట్ర ముఖ్య మంత్రి రాష్ట్రాభివృద్ధికి విజన్ స్వర్ణాంధ్ర 2047 అమలు చేస్తున్నారని చెప్పారు. పాడేరు మాజీ శాసన సభ్యురాలు గిడ్డి ఈశ్వరి మాట్లాడుతూ ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలను సద్వినయోగం చేసుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ డా. ఎం.జె. అభిషేక్ గౌడ్, ఆర్టీసి చైర్మన్ దొన్ను దొర, తదితరులు పాల్గొన్నారు.

.అరకులోయ తహసిల్దార్ ప్రసాద్ కు బదిలీ..

విశాలాంధ్ర-అరకులోయ: అల్లూరి సీతారామరాజు జిల్లా అరకులోయ మండలం తహసిల్దార్ ఎంవిఎస్ ప్రసాద్ కు బదిలీ అయింది.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సాధారణ బదిలీలలో భాగంగా ఇటీవల అధికారులు ఉపాధ్యాయులు ఉద్యోగులు బదిలీల కార్యక్రమం జరిగింది.ఈ బదిలీలలో భాగంగానే అరకులోయ తహసిల్దార్ ఎం వి ఎస్ ప్రసాద్ కు విశాఖపట్నం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని భూ పరిపాలన విభాగానికి ప్రభుత్వం బదిలీ చేసింది.దీంతో ఎంవీఎస్ ప్రసాద్ రెండు మూడు రోజుల్లో ఇక్కడ నుండి రిలీవ్ అయి విశాఖ జిల్లా కలెక్టరేట్ లో భూ పరిపాలన విభాగంలో బాధ్యతలు స్వీకరించనున్నారు.తాహసిల్దార్ బదిలీ అయినప్పటికీ ఇంకా నూతన తాసిల్దార్ అరకులోయ కార్యాలయానికి చేరుకొని బాధ్యతలు స్వీకరించలేదు.

కొత్త ఏడాది కి పాత సమస్యలు స్వాగతం

-నేటి నుంచి పాఠశాలలు పునః ప్రారంభం

- బడులకు చేరుకొని పాఠ్య పుస్తకాలు



విశాలాంధ్ర-చింతపల్లి : నేటి నుంచి (జూన్ 12) పాఠశాలలు పునః ప్రారంభం కానున్న నేపథ్యం లో కొత్త ఏడాదికి పాత సమస్యలు స్వాగతం పలుకుతున్నాయి. ఈ మేరకు చింతపల్లి ఏజెన్సీ లో గత ఏడాది మార్చి నాటికి ఉన్నటువంటి సమస్యలే పునఃప్రారంభం రోజు నాటికి కూడా ఉపాధ్యాయులు, విద్యార్థులను సాదర స్వాగతం పలుకుతున్నాయి. అదే క్రమంలో ఈ ఏడాది కూడా తమ పిల్లలు నేలపైనే చదువులకు శ్రీకారం చుట్టు వలసివస్తుందని విద్యార్థుల తల్లిదండ్రులు అంటున్నారు. ఏజెన్సీ లోని మారుమూల గ్రామాల్లో ఉంటున్న కొన్ని గ్రామాలలో పాఠశాలలకు పక్కా భవనాలు లేవు. దీంతో పూరిపాకల్లోనే తరగతులు నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో బలపం పంచాయతీ పరిధిలోని వీరవరం గ్రామంలో, పాఠశాల ఉన్నప్పటికీ పక్కా భవనం లేక గ్రామస్తులు తాత్కాలికంగా ఏర్పాటుచేసిన పాకలోనే విద్యనభ్యసిస్తున్న పరిస్థితి. దీంతో పిల్లలకు వసతి సౌకర్యం లేకపోవడంతో నానా అవస్థ లు పడుతున్న నేపథ్యంలో పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని, గ్రామస్తులు స్వయంగా షెడ్ నిర్మించుకోవాలని ఆలోచన చేసుకున్నారు. ఆలోచనలను ఆచరణలో పెట్టడంలో భాగంగా ఒక షెడ్డును తాత్కాలికంగా ఏర్పాటు చేశారు. నేడు ఆ రేకుల షెడ్ లోనే పాఠశాల పున: ప్రారంభంకానుంది. అదేవిధంగా తమ్మంగుల పంచాయతీ పరిధిలోని గ్రామం లోనూ నేటికి పాఠశాల లకు పక్కా భవనాలు లేవు. దీంతో ఆ గ్రామంలోని విద్యార్థులు శిథిలావస్థలో ఉన్న భవనంలోనే విద్యనభ్యసించారు. గత ఏడాది మార్చి వరకు అవస్థలు పడుతూనే విద్యను అభ్యసించిన విద్యార్థులకు ఈ ఏడాదైన పక్కాభవనాలు సమకూరుతాయని ఆశించారు. కాగా నేటి (గురువారం) నుంచి పాఠశాలల పున: ప్రారంభం కానున్న నేపథ్యంలో వీరవరం గ్రామస్తులు స్వచ్ఛందంగా నిర్మించుకున్న ఆ పూరి పాకలోనే ఈ ఏడాది కూడా విద్యా బోధన జరగ నుంది. పూరి గుడిసెల్లోని నేలపైనే తమ పిల్లలు విద్య నేర్చు కోవాల్సి వస్తుందని ఆయా గ్రామస్తులు/తల్లి దండ్రులు అంటున్నారు. ఏజెన్సీ వ్యాప్తంగా కొన్ని గ్రామాలలో పాఠశాలలకు పక్కా భవనాలు లేకపోవడంతో ఈ ఏడాది కూడా పాఠశాలల పునః ప్రారంభం కానున్నప్పటికీ విద్యార్థులను అవే సమస్యలు వెంటాడుతూ వచ్చాయి. ఈ మేరకు గ్రామస్తులు స్వచ్ఛందంగా నిర్మించుకున్న షెడ్ ల లోనే ఈ ఏడాది కూడా విద్యార్థులు నేల పైనే కూర్చొని విద్యను అభ్యసించవలసిన పరిస్థితి నెలకొందని తల్లిదండ్రులు అంటున్నారు. గత ఏడాది వరకు పక్కా భవనాలు లేని పాఠశాలలపై ప్రభుత్వం దృష్టి సారించక పోవడంతో ఈ పరిస్థితి నెలకొందని విద్యార్థుల తల్లిదండ్రులు అంటున్నారు ఈ ఏడాది కూడా తమ పిల్లలు పూరి పాకల్లోనే విద్యను అభ్య సించ వలసి వస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా పాఠశాలలో పునఃప్రారంభం కానున్నప్పటికీ మారు మూల గ్రామాల్లోని కొన్ని పాఠశాలలకు పుస్తకాలు కూడా అందని పరిస్థితి నెలకొంది. అలాగే విద్యార్థులకు పంపిణీ చేయవలసిన విద్యార్థి మిత్ర కిట్లు కూడా ఏ మేరకు పంపిణీ జరగనుందో వేచి చూడాల్సి ఉంది..

తల్లిదండ్రులకు గుండెగు'బిల్లు'

ఈ ఏడాది జూన్ 12 పాఠశాలలో పున:ప్రారంభం కానున్న నేపథ్యంలో విద్యార్థుల తల్లిదండ్రులకు గుండెగు "బిల్లు" మనడం అతిశయోక్తి కాదు. పాఠశాలలకు చెల్లించవలసిన ఫీజులు, పుస్తకాలు, యూనిఫామ్, స్కూల్ బ్యాగులు, తదితర సామాగ్రి కొనాలంటే తలకి మించిన భారం అవుతోందని తల్లిదండ్రులు అంటున్నారు. ఇప్పుడు వరకు సంపాదించి నదంతా పిల్లల విద్యా సామగ్రి కే ఖర్చు చేయాల్సి వస్తుందని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలలే కాకుండా, ప్రైవేట్ పాఠశాలల పై కూడా ప్రభుత్వం దృష్టి సారించక పోవడంతో అధిక మొత్తంలో విద్యార్థులకు ఫీజుల చెల్లించాల్సిన పరిస్థితి నెలకొందని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు . ఈ క్రమంలో ప్రభుత్వం తరఫున విద్యార్థులకు ఏర్పాటు చేయవలసిన పక్కా భవనాలు, పుస్తక సామాగ్రిని కూడా సకాలంలో అందించాలని, అదే క్రమంలో ప్రైవేట్ పాఠశాలలపై దృష్టి సారించి, అధిక ఫీజుల వసూలుపై నియంత్రణ చేపట్టాలని ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

కళాకారుల బకాయి సొమ్ము చెల్లించాలి

కళాకారుల సంఘం అధ్యక్షులు అప్పలరాజు డిమాండ్

విశాలాంధ్ర-దుంబ్రిగుడ: కళాకారుల బకాయి సొమ్ము చెల్లించాలని మన్య సీమ కళాకారుల మండల అధ్యక్షులు ఎం. అప్పలరాజు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన బుధవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ 2018 సంవత్సరంలో జన్మభూమి, గ్రామదర్శిని కార్యక్రమాలపై కళాజాత ద్వారా అరకు నియోజకవర్గ పరిధిలో ఉన్న ప్రతి పంచాయతీ గ్రామాలలో గిరిజనులకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. 2019 సంవత్సరంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో రావడంతో కళాకారులకు రావలసిన సొమ్ము నిలిచిపోవడంతో పలు ఇబ్బందులు పడుతున్నామని చెప్పారు.కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చి సుమారు ఏడాది గడుస్తున్న ఇప్పటివరకు కూడా కళాకారులకు బకాయి సొమ్ము చెల్లించకపోవడం బాధాకరమన్నారు. జన్మభూమి, గ్రామదర్శిని వంటి కార్యక్రమాలపై ప్రభుత్వం తరపున గిరిజనులకు అవగాహన పరుస్తూ కళారూపంలో చూపించడం జరిగిందన్నారు. కళాకారులు కేవలం కలనే నమ్ముకుని కుటుంబమంతా జీవనం సాగిస్తున్నామని చెప్పారు. ఈ విషయంపై తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి గత బకాయి సొమ్ము కళాకారులకు అందించేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

యార్డు మరమ్మతులకు ప్రతిపాదనలు పంపాం

జిల్లా అగ్రి ట్రేడ్ & మార్కెటింగ్ అధికారిఅశోక్ కుమార్

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: పాలకొండ వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలోని వీరఘట్టం సబ్ మార్కెట్ యార్డు నందు మిని రైతు బజార్ నిర్మాణం కొరకు ప్రతిపాద నలను డైరెక్టర్ ఆఫ్ మార్కెటింగ్, గుంటూరు వారికి సమర్పించినట్లు జిల్లా అగ్రి ట్రేడ్ & మార్కెటింగ్ అధికారి ఎల్.అశోక్ కుమార్ తెలిపారు.ఈ యార్డులో రెండు గోదాములు, ఓపెన్ షెడ్ డ్రైయింగ్ ప్లాట్ ఫారంలను నిర్మించడం జరిగిందని అన్నారు. గోదాములు మరమ్మతుల నిమిత్తం ఉన్నత అధికారులకు ప్రతిపాదనలను సమర్పించామని అన్నారు. సబ్ మార్కెట్ యార్డ్ సర్వే కొరకు వీరఘట్టం మండల రెవెన్యూ అధికారిని వివరాలు కోరడం జరిగిందని, సర్వే జరిపిన పిదప ప్రహరీ గోడ నిర్మాణం చర్యలు తీసుకోబడునని ఆయన వివరించారు.

అనుమానిత స్థలాలపై పోలీసుల డేగ కన్ను

విశాలాంధ్ర-చింతూరు: చింతూరు పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం అనుమానిత స్థలాలపై డ్రోన్ సహాయంతో డేగ కన్ను వేసి క్షుణ్ణంగా పరిశీలించారు. సంత రోజు కావున ఒరిస్సా నుండి, చత్తీస్గడ్ నుండి అనేకమంది చింతూరు వచ్చిపోతుంటారు. వారిలో అనుమానితులను గుర్తించండిదానికి డ్రోన్ ఉపయోగించారు. పోలీస్ స్టేషన్ పరిసరాల ను, సంతలో అణువణువు పరిశీలించారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతం అవటంతో ఛత్తీస్ గడ్ రాష్ట్రంలో వరుస ఎన్కౌంటర్లో జరగడం, సోమవారం కుంట సమీపంలో అడిషనల్ ఎస్పీ ప్రెషర్ బాంబు కు బలవడం తదితర అంశాలపై నిఘా పెట్టారు . అలాగే జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్, చింతూరు ఎడిషనల్ ఎస్పీ పంకజ్ కుమార్ మీనా, సిఐ దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో గంజాయి అక్రమ రవాణా నిరోధానికి ప్రతిరోజు వాహనాల తనిఖీలు ముమ్మరంగా చేస్తున్నట్లు తెలిపారు. నేరాలు జరిగినప్పుడు ఫలితంగా తెలుసుకోవటానికి, ప్రతి కదలికను చింతూరు పోలీస్ స్టేషన్ లో కనుగొన దానికి, చింతూరు, చట్టి, చిడుమూరు, కల్లేరు, చింతూరు ప్రభుత్వ ఆసుపత్రి తదితర ప్రాంతాల్లో మొత్తం 30 సీసీ కెమెరాలు పనిచేస్తున్నాయని ఎస్ఐ పి రమేష్ తెలిపారు..

గిరిజన సంక్షేమ ఈఈ గా కెవిఎస్ ఎన్ కుమార్



విశాలాంధ్ర-సీతంపేట: గిరిజన సంక్షేమ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గా కె వి ఎస్ ఎన్ కుమార్ బుధవారం పదవి బాధ్యతలు చేపట్టారు ఈ కుమార్ ఇప్పటివరకు విజయవాడ ఈఎన్ సి ఆఫీసులో డిప్యూటీ చీఫ్ ఇంజనీర్ గ విధులు నిర్వహించారు. ఇప్పటివరకు ఈఈ గ విధులు నిర్వహించిన పి రమాదేవి నెల్లూరు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గ బదిలీపై వెళ్లారు.

షాపులలో 18 ఏళ్లలోపు పిల్లలు పనిచేస్తే కేసులు నమోదు చేస్తాం

విశాలాంధ్ర- సీతానగరం : కిరాణా షాపులలో 18 ఏళ్లలోపు పిల్లలు పనిచేస్తే కేసులు నమోదు చేస్తామని, 14 ఏళ్లలోపు పిల్లలను కర్మాగారాల్లో పని చేయించుకుంటే కఠినమైన చర్యలు తీసుకుంటామని పార్వతీపురం ఇంచార్జి లేబర్ ఆఫీసర్ కె గౌరీశంకర్రావు బుధవారం నాడు సీతానగరం మండలంలో అన్ని షాపులను తనిఖీ చేసి యజమానులతో అవగాహన కార్యక్రమాన్ని కార్మిక చట్టాన్ని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు కిరాణా షాపులలో 18 ఏళ్ల లోబడి పని చేయిస్తే కేసులు నమోదు చేయిస్తామని, 18 ఏళ్ల పైబడి పని చేస్తున్న వారికి కనీస వేతనాన్ని అందించాలని ఈకార్యక్రమంలో పార్వతీపురం మహిళా పోలీస్ స్టేషన్ ఏఎస్ఐ తాళాబత్తుల శారద, జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మమ్ముల విశ్వేశ్వరరావు, షాపుల యజమానులు సత్తిరాజు, గోవింద తదితరులు పాల్గొన్నారు.

రైతుబజారు ఏర్పాటుకు ప్రతిపాదనలు సమర్పించాం

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: పాలకొండలో రైతుబజారు ఏర్పాటుపై ఉన్నత అధికారులకు ప్రతిపాదనలు సమర్పించామని జిల్లా అగ్రి ట్రేడ్ & మార్కెటింగ్ అధికారి ఎల్.అశోక్ కుమార్ తెలిపారు.పాలకొండ రైతుబజార్ నిర్మాణానికి ప్రభుత్వ స్థలం లేనందున, జిల్లా కోపరేటివ్ మార్కెటింగ్ సొసైటి వారిని స్థలం కేటాయించమని కోరామన్నారు. అయితే అద్దె ప్రాతిపదికపై మాత్రమే స్థలాన్ని కేటాయిస్తామని తెలిపారన్నారు. కాని ప్రభుత్వ నిబంధనల మేరకు ప్రభుత్వ స్థలంలో మాత్రమే ఉచితంగా రైతుబజారు ఏర్పాటు చేయాల్సి ఉందని స్పష్టం చేశారు. అయినప్పటికీ ఈ విషయమై కమిషనర్, వ్యవసాయ మార్కెట్ సంచాలకులు, గుంటూరు వారికి రైతు బజారు ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపామని, వారి నుంచి తదుపరి ఆదేశాలు వచ్చిన తక్షణమే తగు చర్యలు తీసుకోబడునని వివరించారు.

మన్యంలో నిర్వహించిన జాబ్ మేళాలో 54 మంది ఎంపిక

విశాలాంధ్ర-సీతంపేట: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు ఉద్యోగ కల్పనలో భాగంగా పాలకొండ నియోజకవర్గం సంబంధించి సీతంపేట లోని స్థానిక యూత్ ట్రైనింగ్ సెంటర్ ఆవరణంలో బుధవారం జాబ్ మేళ నిర్వహించటం జరిగింది. ఈ మెగా జాబ్ మేళ కి 12 కంపెనీ ప్రతినిధులు హాజరయ్యారు.ఈ రోజు జరిగిన ఈ జాబు డ్రైవ్ కు 168 మంది ఇంటర్వ్యూలకు హాజరుకాగా అందులో 54 మంది 12 కంపెనీలలో ఎంపిక కావడం జరిగింది అనీ జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి కె.సాయి కృష్ణ చైతన్య తెలిపారు. జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి కె సాయి కృష్ణ చైతన్య మాట్లాడుతూ ఇలాంటి అవకాశాలని నిరుద్యోగా యువత అందిపుచ్చుకుని ఉన్నతా శిఖరాలు అదిరోహించాలని అన్నారు. ప్రిన్సిపాల్ గవర్నమెంట్ ఐ.టీ.ఐ కళాశాల సీతంపేట గోపాలా కృష్ణ మాట్లాడుతూ ఈ జాబ్ మేళాలు గిరిజన నిరుద్యోగ యువతి యువకులు సద్వినియోగం చేసుకోవాలి అని తెలిపారు.

జే కే సి టి ఆధ్వర్యంలో బోర్ సామాగ్రి, ఆదివాసి బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం వితరణ.

విశాలాంధ్ర-చింతూరు : జే.కే. సి.టి ఆధ్వర్యం బుధవారం వేగితోట ఆదివాసి గ్రామస్తులకు రూ 17000.విలువగల బోర్ సామాగ్రిని అందజేశారు. అనంతరం ఏడుగురాళ్ళ పల్లి గ్రామానికి చెందిన ఇర్కం రాము నిరుపేద గిరిజనుడి కి 6000.వేల రూపాయల నగదు, అలాగే చటి. గ్రామపంచాయతీ వీరాపురం గ్రామానికి చెందిన పీసం రాములమ్మ భర్త పెంటయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో ఆర్థిక పరిస్థితి బాగోలేనందున ఆమె కుటుంబానికి 5000 రూపాయలు నగదును జెకెసి ట్రస్ట్ చైర్మన్ ప్రముఖ ఆయుర్వేద వైద్యులు జమాల్ ఖాన్ అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాజీ తెలుగుదేశం మండల అధ్యక్షులు ఎండి జహంగీర్, మార్కెట్ కమిటీ సభ్యులు పి సాల్మన్ రాజు, అనీగి చంద్రయ్య, రసూల్, తుర్రం ముత్తయ్య, రాఘవయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఐటీడీఏ డిప్యూటీ ఈఓ గా రామ్మోహన్

విశాలాంధ్ర- సీతంపేట: ఐటిడిఏ డిప్యూటీ డిఈఓ గా జి రామ్మోహన్ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా డిప్యూటీ ఈవో మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తానని, డ్రాప్ అవుట్ విద్యార్థులు ఎక్కడ లేకుండా బాధ్యతగా సర్వే జరిపి విద్యార్థులు అంతా బడిలో ఉండే విధంగా కృషి చేస్తామన్నారు .

ఉపాధి పనులను సద్వినియోగ పరుచుకోండి

సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు హరి

విశాలాంధ్ర-దుంబ్రిగుడ: వలస కూలీలను నివారిస్తూ గ్రామంలోని ఆవాస ప్రాంతాల్లోనే పనులు కల్పించి ఆర్థికంగా ఆదుకోవడంలో భాగంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన జాతీయ మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులను గిరిజనులు సద్వినియోగ పరచుకోవాలని మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు, కంద్రుమ్ పంచాయతీ సర్పంచ్ కిముడు హరి గిరిజన ఉపాధి కూలీలకు సూచించారు. పంచాయితీ పరిధిలోని బైలుగుడ గ్రామంలోని స్వాభి .హరి అనే గిరిజనుడి భూమిలో భూమి చదును నిర్వహణ పనులకై బుధవారం సర్పంచ్ హిందు సాంప్రదాయ బద్ధ పూజలు నిర్వహించి కొబ్బరికాయ కొట్టి ఉపాధి పనులు నిర్వహణకై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన కూలి పనులకై వలసలు వెళ్లకుండా ఎంజిఎన్ఆర్ఇజిఎస్ అధికారులు కల్పించే ఉపాధి పనుల్లో చేరి తద్వారా వచ్చే కూలి డబ్బులతో జీవనోపాధిని కల్పించుకోవాలన్నారు. ఉపాధి జాబ్ కార్డు కలిగివున్న ప్రతి ఒక్క గిరిజనుడు గిరి మహిళలు పనుల్లో చేరి ఉపాధి పనులను వినియోగించుకోవాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు శెట్టి ఆనంద్, వార్డు సభ్యులు కొర్రా అర్జున్, ఎంజీఎం ఆర్ఈజీఎస్ టెక్నికల్ అసిస్టెంట్ వసంత, ఫీల్డ్ అసిస్టెంట్ సోంగుల దేవకి, పిసా ఉపాధ్యక్షుడు తాంగుల పట్నాయక్, గ్రామస్థులు కొర్రా లోకిరామ్, స్వాభి సుభారావు, గ్రామ గిరిజనులు మహిళలు పాల్గొన్నారు.

దానధర్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సామూహిక అక్షరాభ్యాసం

విశాలాంధ్ర-రాజవొమ్మంగి: భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు తాము సూరిబాబు ఆధ్వర్యంలో సామూహిక అక్షర అభ్యాసం కార్యక్రమం లబ్బర్తి గ్రామలో ఉన్న శ్రీశ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయం లో ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమానికి లబ్బర్తి, నెల్లిమెట్ల, లాగరాయి గ్రామాలకు చెందిన 25 మంది విద్యార్థులు పాల్గొన్నారు, విద్యార్థులతో పూజ కార్యక్రమలు నిర్వహించి,ట్రస్ట్ వారు పంపిణి చేసిన పలకలు, బలపాలతో అక్షర అభ్యాసం చేయించారు. కార్యక్రమంలో ఎం ఈ ఓ సూరయ్య రెడ్డి,గ్రామ ప్రజలు ఈక ఆదినారాయణ, ఈక చిన్న నాగరాజు, ఈక శ్రీను,ఈక స్వర్ణలత సుర్ల రమణ, రెడ్డి అప్పలనాయుడు, మాడెం కళ్యాణం, ఈక శ్రీరామ్కుమార్, తాము మనోహర్ బాబు, లాగరాయి అంగన్వాడీ టీచర్ %ఖ%. మంగయమ్మ, నెల్లిమెట్ల అంగన్వాడీ టీచర్ పల్లెటి విశ్రాంతి, లబ్బర్తి అంగన్వాడీ 1,2.టీచర్లు. పాల్గొన్నారు.

పాలిథిన్ తో పెనుముప్పు

వారపు సంతలలో యదేచ్ఛగా విక్రయాలు

విశాలాంధ్ర-చింతపల్లి : పాలిథిన్ కవర్లు వాడకం పర్యావరణానికి హానికరమని శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు. ప్రభుత్వం, అధికారులు వద్దని వారిస్తున్నా, క్షేత్రస్థాయిలో మాత్రం వాటిని నియంత్రించ లేకపోతున్నారు. మన్యం లో వారపు సంతల్లో వీటి అమ్మకాలు, వినియోగం అధికంగాజరుగుతుంది. సంతల్లో సరుకులు విక్రయించే వ్యాపారులు పాలిథిన్ కవర్లను వదిలి వెళ్ళడంతో అవి రహదారుల పైన, మురుగు కాలువలలోను కుప్పలుగా పేరుకుపోతున్నాయి. కూరగాయలు, తినుబండరాలు పాలిథిన్ సంచుల్లో తీసుకు రావడం భుజించడం, అనంత రం వాటిని వదిలి వెళ్ళడంతో ఆహారం కోసం వచ్చిన పశువులు కవర్లను తిని మృత్యువాత పడుతున్నాయి.

మన్యం లో వారపు సంతలే సూపర్ మార్కెట్లు

మారుమూల గ్రామాల గిరిజనులు నిత్యవసర సరుకులకు వారపు సంతలను ఆశ్రయిస్తుంటారు. వారపు సంతల్లో సరుకులు కొనుగోలు చేసిన వారికి వ్యాపారులు పాలిథిన్ కవర్లలో సరుకులను వేసి విక్రయిస్తున్నారు. సరుకులు తెచ్చుకున్న గిరిజ నులు కవర్లను బయట పారేస్తుంటారు.వారపు సంతల్లోనూ వ్యాపారులు విచ్చల విడిగా కవర్లు వదిలి వెళ్ళడంతో పారిశుధ్యం అస్తవ్యస్తంగా మారుతుంది. గతంలో పాలిథిన్ కవర్లను సేకరించి నిప్పు పెట్టేవారు. ప్రస్తుతం అలా కూడా చేయడం లేదు. పశుగ్రాసం లభించక పశువులు కవర్లను ఆహారంగా తీసుకుని మృత్యువాతకు గురవుతున్నాయి. గతంలో మండల కేంద్రంలో పాలిథిన్ సంచుల వాడకాన్ని, అమ్మకాలను నిషేధించాలని అధికారులు, తలచినప్పటికీ దాన్ని ఆచరణలో పెట్టడంలో ప్రతిసారి వైఫల్యం చెందు తున్నారు. ప్రస్తుతం వేసవి కాలం కావడం వల్ల పచ్చిక దొరకని పరిస్థితి. దీంతో పశువులు గోడపత్రికలు, కాగితపు గ్లాసులు, ప్లాస్టిక్ తదితరు వాటిని తిని మృత్యువాత పడుతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండల కేంద్రంలోనే కాక వారపు సంతల్లోనూ పాలిథిన్ వినియోగాన్ని నిరోధించాలని పలువురు శాస్త్రవేత్తలు, మేధావులు హెచ్చరించిన సందర్భాలు అనేకం. పాలిథిన్ కవర్లు అమ్మ రాదని, వినియోగించరాదని సూచిస్తున్నప్పటికీ వారపు సంతలలో వ్యాపారులు వీటిని యదేచ్ఛగా విక్రయిస్తున్నారు. దీనిపై మండల పరి షత్, పంచాయతీ అధికారులు కఠినంగా వ్యవహరించకపోవడం వల్లన పాలిథిన్ నియంత్రణ కావడం లేదనే అభినందలు వినిపిస్తున్నాయి. మండల కేంద్రంలోనే గాక మన్యం వ్యాప్తంగా పశు యజమానులు పశువులను విచ్చలవిడిగా వదిలిపెట్టడం వల్ల పచ్చిక దొరకని పరిస్థితులలో అవి రహదారులపైనే సంచరిస్తూ గోడ పత్రికలు, పాల్తిన్ సంచులలో ఉన్న తిండి పదార్థాలను తినేందుకు ప్రయత్నించి, ఆ పాలిథిన్ కవర్లను తినడం వలన మృత్యువాత పడుతున్నాయి. అదే క్రమంలో పశువులు రహదారులపై సంచరించడం వల్ల అనేక ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి వారపు సంతలలో పాలిథిన్ సంచుల విక్రయాలను, వినియోగాన్ని నిరోధించడంతోపాటు పశువులను రహదారులపై తిరగకుండా యజమానులు వాటిని సొంతంగా మేపుకునే పరిస్థితిని కల్పించాలని ఈ ప్రాంతీయులు కోరుతున్నారు.

లేబర్ కోడ్ లు రద్దు చేయాలి

విశాలాంధ్ర-సీతంపేట: మండలం కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక ఉద్యోగ రైతు వ్యతిరేక విధానాలు నశించాలని, సిఐటియు డిమాండ్ సీతంపేట మండలం మధ్యాహ్నం భోజనం కార్మికుల సమావేశం బుధవారం సిఐటియు కార్యాలయం ఆవరణలో జరిగింది. అనంతరంసిఐటియు ఆధ్వర్యంలో జూలై 9 సార్వత్రిక సమ్మె జయప్రదం చేయాలని కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు దావాల.రమణారావు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి మూడవసారి అధికారం చేపట్టిన తర్వాత కార్మిక చట్టాలన్నింటిని రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్ లు తీసుకొస్తున్నారు.లేబర్ కోడ్ లు అమలు చేస్తే కనీసం కార్మికులు తమ సమస్యలపై నిరసన కూడా తెలియజేసే అవకాశం కోల్పోతారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికే దేశంలో కనీస వేతనాలు అమలు కాక, ఉద్యోగ భద్రత లేక కార్మికులు, ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని వీరి సమస్యలపై నిరసన తెలుపుకు నే అవకాశం కూడా కోల్పోతారని,ఇది ఒకరకంగా దేశంలో నిరంకుశ విధానాలను అవలంబించడ మేనని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం విధానాలు బలపరుస్తూ టిడిపి కూటమి ప్రభుత్వం 8 గంటల పని 12 గంటలకు పెంపు మహిళలు రాత్రిపూట పనిచేయాలని రూల్స్ సవరించాలని మంత్రివర్గం నిర్ణయం కార్పొరేటర్ల ప్రయోజనాల కోసం కార్మికుల శ్రమ దోపిడీకి గురయ్యే విధంగా కార్మిక చట్టాన్ని మార్పు చేయడానికి తీవ్రంగా ఖండించారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా జూలై 9న సమ్మె చేపట్టనున్నట్టు తెలిపారు. ఆ సమ్మె జయప్రదానికి కార్మిక వర్గం సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. కార్మికులను బానిసలుగా చేసే 4 లేబర్ కోడ్స్ రద్దు చేయాలి .కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలి.బ్యాంకులు ఇన్సూరెన్స్ ప్రభుత్వరంగ పరిశ్రమల ప్రైవేటీకరణ ఆపాలి.అసంఘటిత రంగ కార్మికులైన ఆటో,ముఠా, బిల్డింగ్, తోపుడు బండ్లు కార్మికులకు పిఎఫ్ ,ఈఎస్ఐ తో కూడిన సమగ్ర చట్టం చేయాలి.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వరంగ పరిశ్రమల్లో ఖాళీగా ఉన్న పోస్టులకు వెంటనే భర్తీ చేయాలి.ఆశా, అంగన్వాడి ,మధ్యాహ్నం భోజన పథకం, శానిటేషన్ వర్కర్స్ ,వివో ఏ, వి ఆర్ ఎ ,ఆర్ పి లు ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి.ఆప్కాసను కొనసాగించాలి. మోటార్ వెహికల్ చట్టాన్ని రద్దు చేయాలి.

ఫీల్డ్ అసిస్టెంట్స్ 104, 108, 102 మెడికల్ అండ్ హెల్త్ సమస్యలను పరిష్కరించాలి.

ఇపీ ఎస్ 95 కనీస పెన్షన్ 9000 రూపాయలు ఇవ్వాలి. స్వామినాథన్ కమిటీ సిఫార్సులు అమలు చేయాలి. పార్లమెంటులో మద్దతు ధరల చట్టం చేయాలి.ఉపాధి పనులు 200 రోజులు 600 రూపాయలు కూలి ఇవ్వాలని,పట్టణాలు వర్తింపజేయాలని డిమాండ్ చేశారు కార్యక్రమంలో ఎన్ రోయి భారీ ,ఏ బుజ్జి ,డి సునీత ,మధ్యాహ్నం భోజనం కార్మికులు కార్మికులు తదితరులు పాల్గున్నారు.

రేషన్ లో యం.డి.యు వ్యవస్థ రద్దుతో ప్రజలకి నష్టం

విశాలాంధ్ర-బలిజిపేట: రేషన్ లోయం.డి.యు వ్యవస్థను రద్దువల్ల ప్రజలకి నష్టం, నాణ్యమైన సన్న బియ్యం ఇవ్వాలి. ప్రజా పంపిణీ మెరుగుపర్చాలంటూ సీపీఎం డిమాండ్ చేశారు. ఈ మేరకు సీపీఎం నాయకులు మాట్లాడుతూ 14 రకాలు వస్తువులు అందించాలి, నగదు బదిలీ వద్దు సిపిఐ(యం) బలిజిపేట మండలం తాసిల్దార్ ఆఫీస్ వద్ద నిరసన తెలియజేశారు. యం.డి.యు. ఉపాధి దారులు,సిపిఎం పార్టీ తాసిల్దార్ ఆఫీస్ వద్ద నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా కమిటీ నాయకులు రెడ్డి వేణు, మండల కార్యదర్శి వై. మన్మధ రావు మాట్లాడారు. ప్రజలకు నిత్యావసరాల పంపిణీలో యం.డి.యు వ్యవస్థ రద్దు చేయాలనే రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని, దీనితోపాటు రేషన్ షాపుల వద్ద కూడా సరఫరా జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని సిపిఐ (యం) రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తున్నది. యం.డి.యు. వాహనం వచ్చే సమయానికి కూలీ పనులకు వెళ్లిన పేదలకు తరువాత రేషన్ డిపో వద్ద సరుకులు తీసుకునేట్లుగా ఏర్పాటు ఉండాలి. తప్ప మొత్తం వ్యవస్థనే రద్దు చేయడం పేద ప్రజలకు నష్టం నాణ్యమైన సన్నబియ్యం ప్రజ లకు అందించాలి. యం.డి.యు వ్యవస్థ రద్దు వలన వాహనాల డ్రైవర్లకు, సహాయకులకు ఉపాధి లేకుండా పోతుంది. ప్రస్తుతడీలర్లు వ్యాపారం చేసుకునేందుకు వీలుగా రేషన్ షాపులను కిరాణా దుకాణాలుగా మారుస్తామని, బిజెపి కేంద్రం అందించే భారత్ ఉత్పత్తులు తక్కువ ధరకు అందిస్తామని, దీనికి కేంద్రం అనుమతిచ్చిందని కూటమి ప్రభుత్వం ప్రకటించింది. ఇది అమలు చేయాలి. రాష్ట్ర ప్రభుత్వం యం.డి.యు. వ్యవస్థ రద్దు నిర్ణయంఉపసంహరించుకోవాలని, కూటమి ప్రభుత్వం వాగ్దానం చేసినట్లుగా బియ్యంతోపాటు కందిపప్పు, నూనె, చింతపండు రేషన్ డిపోల ద్వారా సరఫరా చేయాలని సిపిఐ(యం) కోరుతుంది.రేషన్ ద్వారా తీసుకుంటున్న బియ్యం అమ్ముకుంటున్నారనే పేరుతో దొడ్డిదోవన నగదు బదిలీ పథకాన్ని ప్రవేశపెట్టడాన్ని సిపిఐ(యం) వ్యతిరేకిస్తున్నది.నగదు బదిలీప్రవేశపెట్టడమంటే ప్రజా పంపిణీ (రేషన్)వ్యవస్థను ప్రజల నుండి దూరం చేయడమే. మార్కెట్లో బియ్యం ధరలు పెరిగినా ప్రభుత్వం ఇచ్చే నగదు మాత్రం పెరగదు. అంతిమంగా పేద ప్రజలు నష్టపోతారు. కాబట్టి రేషన్ సరుకులు బదులు నగదు ఇచ్చే నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని సిపిఐ(యం) కోరుతున్నది. కార్యక్రమంలో నాయకులు గేదెల సత్యనారాయణ, బోగ్గాన భానుమూర్తి, దాన్నాన తిర్నాద, యు లక్ష్మి, బలరామ నాయుడు,, నల్ల ఈశ్వరరావు, ఎండియు మండల నాయకులు రవి, పోలినాయుడు తదితరులు పాల్గొన్నారు. ..

రోడ్డు నియమ నిబంధనలను తప్పనిసరిగా పాటించండి

విశాలాంధ్ర-సీతానగరం: జిల్లా ఎస్పీ ఆదేశాలమేరకు రోడ్డు భద్రత నియమాలను తప్పనిసరిగా పాటించాలని ఎస్సై రాజేష్ తెలిపారు. బుధవారం నాడు స్థానిక హనుమాన్ జంక్షన్ వద్ద వాహనాలు తనిఖీచేసి,వాహనదారులు ఆటోయజమానులు ప్రతిఒక్కరు కూడా రోడ్డు భద్రత నియమాలు పాటించాలని, విధిగా హెల్మెట్ ధరించాలని, ప్రయాణం చేసేటప్పుడు అన్ని డాక్యుమెంట్స్ కలిగి ఉండాలన్నారు. సీట్ బెల్ట్ పెట్టి రోడ్లు ప్రయాణం చేయాలని, మద్యంసేవించి వాహనాలు నడపరాదని, మైనర్లకు వాహనాలు ఇవ్వరాదని అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో ఆయనతోపాటు సిబ్బంది పాల్గొన్నారు.

ఎండియు వాహనాల రేషన్ పంపిణీ పునరుద్ధరణ చేయాలి

ఆదివాసి గిరిజన సంఘం డిమాండ్

విశాలాంధ్ర-దుంబ్రిగుడ: ఎండి యువాహనాల రేషన్ పంపిణీ పునరుద్ధరణ చేయాలని ఆదివాసి గిరిజన సంఘం డిమాండ్ చేసింది. ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో మండలంలోని కురిడి పంచాయితీ పిత మర్రిగూడ గ్రామంలోఎండి యు వాహనాల ద్వారా ఇంటింటికి రేషన్ సరుకులు పంపిణీ చేయాలని ఆందోళన చేశారు. ఈ సందర్భంగా గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు సూర్యనారాయణ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి సంక్షేమ పథకాలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని చెప్పారు. కూటమి ప్రభుత్వం డిఆర్ డిపో నుంచి రేషన్ సరుకులు పంపిణీ చేయాలన్న నిర్ణయం తీసుకోవడం వల్ల రేషన్ లబ్ధిదారులకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. కిలోమీటర్ల దూరం వెళ్లి బరువైన రేషన్ వస్తువులు మోసుకుని రావడంతో వృద్ధులు, వికలాంగులు రేషన్ పొందలేని పరిస్థితి ఏర్పడిందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ విషయంపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఇంటింటికి వాహనాల ద్వారా పంపిణీ చేసే విధంగా పునరుద్ధరణ చేయాలని డిమాండ్ చేశారు. ..

11 ఏళ్ల పాలనలో ఎన్నో విజయాలు

బొండ్ల చిరంజీవి. కాకూరు శేఖర్

విశాలాంధ్ర-జికే వీధి : కేంద్రం లో నరేంద్ర మోదీ ప్రధానిగా 11 ఏళ్ల పాలంలో ఎన్నో సంక్షేమ, అభివృద్ధి పథకాలు అమలయ్యాయని బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు బోండ్ల చిరంజీవి, మండల అధ్యక్షులు కాకూరు శేఖర్ అన్నారు. రాష్ట్రాల అభివృద్ధికి అధికశాతం నిధులు మంజూరు చేశారన్నారు. వందల ఏళ్లనాటి సమస్యలపై నరేంద్ర మోదీ నాయకత్వం తో విజయం.సాధించగలిగామని చెప్పారు. ప్రజలకు కేంద్రం చేసే సంక్షేమ అభివృద్ధిలో రాష్ట్రాలు చేసేవి ఇసుమంత అయితే కేంద్రం చేసేది కొండంత అని వ్యాఖ్యానించారు. అయిదేళ్లుగా ఉచిత రేషన్ ఎన్ఆర్ఈజీఎస్ తో ఉపాధి పని కల్పన, ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి. పసల్ భీమా యోజన. కృషి సమయి యోజన .జన్ ధన్ యోజన. అగ్రికల్చర్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ప%శీ%డ్. వన్ నేషన్ వన్ రేషన్. కిసాన్ సమృద్ధి కేంద్రాలు. కిసాన్ రైలు మార్గాలు. ఏజెన్సీ ప్రాంతాల మండలానికి ఒక ఏకలవ్య పాఠశాలలు. గ్రామసడక్ యోజన ద్వారా రహదార్లు నిర్మాణం. జన్మన్ ఇళ్లు.మహిళ సాధికారత. సుకన్య సమృద్ధిగా యోజన. దేశ రక్షణ రంగంలో అగ్నివీర్. జాతీయ ఆహార భద్రత సహాయం. గిరిజన ప్రాంతాల్లో మెడికల్ కాలేజీలు. రాజమండ్రి నుండి విజయనగరం వరకు గిరిజన పర్యాటక ప్రాంతాలు కలుపుతూ నేషనల్ హైవే మార్గం. పర్యాటక లంబసింగి. అరకు. మారేడుమిల్లీ వంటి పర్యాటక ప్రాంతాల అభివృద్ధి. ఉజ్వల యోజన. జలజీవన్ మిషన్. ముద్రలోన్స్, మహిళ ఆత్మగౌరవం కాపాడే దిశగా స్వచ్ఛభారత్. అంగన్వాడీ కేంద్రాలకు స్వచ్ఛ అభియాన్ పోషణ . రైతు పంటలకు మద్దతు ధర యూరియా డి ఏ పి. ఎరువుల ధరలు తగ్గించడం. రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించడం. గిరిజన ప్రాంత%శీ% లో ఉన్నటువంటి కాఫీకి కేంద్ర గుర్తింపు. కాఫీ రైతులకు కల్లాలు. ఆరోగ్య మందిర్ వైద్యసేవలు వంటి ఎన్నో సంక్షేమ పథకాలు పూర్తి కేంద్రప్రభుత్వ సహకారమేనని అన్నారు . పదకొండు ఏళ్ల పాలనలో నిరంతర సంక్షేమానికి భవిష్యత్తు అభివృద్ధికి కేంద్రప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు.11 ఏళ్ల సంక్షేమ పథకాలు అమలు ప్రజలకు చేరవేసి వివరించాలని కేంద్ర రాష్ట్ర బీజేపీ పిలుపు మేరకు 11ఏళ్ల నరేంద్రమోదీ బీజేపీ పథకాలు ప్రజలకు వివరిస్తామని ఈ సందర్భంగా బొండ్ల చిరంజీవి. కాకూరు శేఖర్ అన్నారు.

ఏనుగుల గుంపులో చేరిన మరో గున్నఏనుగు పిల్ల



విశాలాంధ్ర-సీతానగరం: పార్వతీపురం మన్యం జిల్లాలో ఏనుగులగుంపు వచ్చి తొమ్మిదేళ్లు గడవడం, బుధవారం వేకువజామున సమయంలో సీతానగరం మండలంలోని కోటసీతారాంపురం టేకు తోటలో 9వ ఏనుగుబిడ్డకు జన్మనిచ్చాయి. కొత్తగా జన్మించిన గున్నఏనుగు ఆడ లేదా మగ అన్నది తేలడానికి కనీసం సంవత్సరం పడుతుందని అటవీశాఖ అధికారులు తెలిపారు. కొత్తగా జన్మించిన గున్నఏనుగును ఏనుగులగుంపు మధ్యలో ఉంచడంతోపాటు, తల్లిఏనుగు నాలుగు కాళ్ల మధ్యలో ఉంచడం వలన ఎవరికి కనిపించ కుండా తగుజాగ్రత్తలు తీసుకుంటున్నాయి.పిల్లఏనుగుతో కలిపి తొమ్మిది ఏనుగులు ఉండగా, వాటిలో గత ఏడాది పుట్టిన పిల్లఏనుగు ఆడ ఏనుగుపిల్ల అన్నట్లు తెలుస్తుంది. దంతాల బట్టి ఏనుగును ఆడ లేదా మగ అని కూడా తెలుసుకోవచ్చని, ఇదికూడా కొంతకాలం తర్వాత తెలుస్తుందన్నారు. పుట్టిన ఏనుగుపిల్ల ఫోటో తీయాలన్నా కూడా ఏనుగులు బయటికి కనిపించకుండా రక్షణ కవచంగాఉంటాయని, ఇప్పుడు ఏనుగుల గుంపువైపు ఎవరైనావెళ్తే క్రూరంగా ప్రవర్తిస్తాయని తెలిపారు. అటవీశాఖ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని అటువైపు ఎవరు వెళ్లకుండా తగుచర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కుంకి ఏనుగులు తెప్పించి ఈ ఏనుగుల గుంపును తరలిస్తామని చెప్పిన ప్రకటనను వెంటనే అమలు చేసి పార్వతీపురం మన్యం జిల్లాలో రైతుల పంట నష్టాన్ని భర్తీ చేసే చర్యలు తీసుకోవాలని పార్వతీపురం మన్యం జిల్లా ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. సీతానగరం మండలంలోని కుంకి ఏనుగులు ఉండేందుకు చేపడుతున్న చర్యలను కూడా వేగవంతంచేసి ఏనుగులుగుంపును తరలించే ప్రక్రియ చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇటీవల కర్ణాటక నుంచి తెప్పించిన కుంకి ఏనుగులను పార్వతీపురం మన్యం జిల్లాకు తరలించే చర్యలు కూడా చేపట్టాలని పార్వతీపురం మన్యం జిల్లాలోని ప్రజలంతా రైతులంతా ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు.

జర్రెల పంచాయతీలో జనాభా నిర్వహణ కార్యక్రమం

విశాలాంధ్ర-జికే వీధి : గూడెం కొత్తవీధి మండలం జర్రెల పంచాయతీలో బుధవారం జనాభా నిర్వహణ కార్యక్రమం సర్పంచ్, సెక్రటరీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పొత్తూరు విష్ణుమూర్తి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం నిర్ణయం ప్రకారంగా జనాభా నిర్వహణ విధానం పేరుతో ప్రభుత్వం సర్వే నిర్వహిస్తోందన్నారు. ఈనెల 1నుండి ప్రారంభమై 20 తేది వరకు కొనసాగుతుందన్నారు, కూటమి ప్రభుత్వం ప్రతి కుటుంబం - మీ అభిప్రాయం మార్గదర్శణం పోస్టర్లు ఆవిష్కరించారు.జనాభా సమతుల్యత సాధించే దిశలో జనాభా నిర్వహణ విధానం పై అలోచన చెయ్యాలని ఇందుకోసం క్యూఆర్ కోడ్ ను స్కాన్ చేసి 9ప్రశ్నలకు సంబంధించి ప్రజలు అభిప్రాయాలు చెప్పాల్సింఉంటుందని, జనాభా స్థానభ్రంశం చెయ్యడం ద్వారా దేశవ్యాప్తంగా జనాభా సవరించవచ్చునన్నారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ వి నాగరాజు, సెక్రటరీ శ్రీదేవి జనసేన పార్టీ నాయకులు వార్డు మెంబర్ కె భగవాన్, పి వెంకటేష్,టీ వెంకటరమణ, రాజేశ్వరి సచివాలయం సిబ్బంది డ్వాక్రా మహిళలకు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

జిల్లాలో 11రహదారులకు అటవీ అనుమతులు

విశాలాంధ్ర-పార్వతీపురం: జిల్లాలో 11 రహదారుల నిర్మాణానికి అటవీ అనుమతులు మంజూరు చేశారు. బుధవారం జిల్లా కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్ అధ్యక్షతన వర్చువల్ విధానంలో జిల్లా స్థాయి కమిటీ సమావేశం జరిగింది. ఈ కమిటీ సమావేశంలో కురుపాం మండలంలో సందిగూడ నుండి కాగుమాను గూడ వరకు 820 మీటర్ల రహదారి నిర్మాణానికి, కాగుమానుగూడ నుండి సాలిదంగు వరకు 820 మీటర్ల రహదారి, పొద్దీస నుండి సాలమానుగూడ వరకు 1320 మీటర్ల రహదారి, సాలమానుగూడ నుండి చాపరాయిగూడ వరకు 1300 మీటర్ల రహదారి, దాముగూడ నుండి చినంటుజోల వరకు 815 మీటర్లు, మంటికొండ నుండి దాముగూడ వరకు 733 మీటర్లు, జె పులుపుట్టి నుండి వై పులిపుట్టి వరకు 1140 మీటర్లు, జాజరుగూడ నుండి జె పులుపుట్టి వరకు 1120 మీటర్లు, తిత్తిరి నుండి దొమ్మిడి వరకు 1208 మీటర్లు, దొమ్మిడి నుండి గాలిమానుగూడ వరకు 1034 మీటర్లు, తిత్తిరి నుండి గునుగుడ వరకు 1197 మీటర్లు రహదారి నిర్మాణానికి అనుమతులు జారీ అయ్యాయి. ఈ రహదారులు గిరిజన ఆవాసాలకు బయటి ప్రపంచంతో అనుసంధానం చేయుట అత్యావశ్యమని కమిటీ భావించింది. త్వరగా రహదారులు నిర్మాణం చేసి గ్రామాలకు రహదారి సౌకర్యం కల్పించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈవర్చువల్ సమావేశంలో పార్వతీపురం ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి మరియు పార్వతీపురం సబ్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, సీతంపేట ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి మరియు పాలకొండ సబ్ కలెక్టర్ సి యశ్వంత్ కుమార్ రెడ్డి, జిల్లా అటవీ అధికారి జి.ఏ.పి.ప్రసూన తదితరులు పాల్గొన్నారు.

చింతాడ,, రెండిళ్ల చుట్టం...

- అభివృద్ధికి ఆమడ దూరం- పదవులకై పాకులాట

- మౌలిక వసతుల కల్పనలో తొండిఆట..

విశాలాంధ్ర-ఆమదాలవలస: ఎంతో ప్రతిష్టాత్మమైన ఏడవ వార్డు చింతాడ కనీస మౌలిక వసతులు లేక రోడ్లపైనే మురుగునీరు ఉండడంతో ఆ ప్రాంతం చిత్తడిగా మారుతుంది. దీని ద్వారా వెదజల్లే దుర్వాసనతో ఆ ప్రాంత వాసులు అస్వస్థతల కు గురై ఆసుపత్రి లలో చేరుతున్నారు. ఈ ప్రాంతం ను ఇరువురు పాలకులు పాలిస్తున్నారు. ఇరు వర్గాలకు చెందిన నాయకులు పాలకుల వద్ద ప్రాబల్యం కోసం తొండి ఆట ఆడుతున్నారని విమర్శలు వినిపి స్తున్నాయి. మున్సిపాలిటీలో ఒకరైతే నియోజకవర్గం లో మరొకరు చేతిలో పాలన ఉంది. అంతేకాకుండా అటు ఎంపీ కి ఇటు ఎమ్మెల్యే కి అత్యంత కీలకమైన ప్రాంతం చింతాడ. రెండిల్లు చుట్టం కావడంతో అభి వృద్ధికి ఆమడ దూరంలో ఉంది. కనీస మౌలిక వస తుల కల్పనలో కూడా తాము కాదంటూ దాటవేస్తు న్నారు. అసలు ఒక ప్రాంతాన్ని పాలించే నాయకులు ఇటువంటి వివక్ష చూపటం ఎంతవరకు సమంజసం అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఈ ప్రాంతంలో ఉన్న రెండు వర్గాలకు ప్రాతినిధ్యం వహిస్తున్న నేతలు వారి వ్యక్తిగత పదవులకు ప్రాకులాడుతున్నారే గాని సమ స్యలను నేతలకు వివరించి పరిష్కారానికి కృషి చేయ డం లో తొండి ఆట ఆడుతున్నారని స్థానికులు ఆరోపి స్తున్నారు. రోడ్డుపై మురికి నీరు నిలువు ఉండటం పై నేతలు తలోదారిగా వ్యవహరిస్తున్నారని విమర్శలు లేకపోలేదు. గత వైసిపి పాలనలో గడపగడపకు మన ప్రభుత్వం ద్వారా ఆ సచివాలయానికి మంజూరైన దాంట్లో 10 లక్షలు చింతాడ అభివృద్ధికి కేటాయిస్తే వివాదాల కారణంగా అక్కడ కాలవ నిర్మించకుండా నిలిపివేశారు. ఏదైనా సరే ప్రతిపక్షంలో ఉన్నవారు మాత్రం అభివృద్ధికి సహకరించటం లేదని వాదన వినిపిస్తుంది. ఎన్నికల సమయంలో హామీలు గుప్పిం చిన నాయకులు గద్దెనెక్కిన తర్వాత పట్టించుకోవడం లేదా,,! లేక స్థానిక నాయకులు ఆ విషయాలను ప్రస్తా వించటం లేదా అనే ప్రశ్నలు మొదలవుతున్నాయి. ఈ గ్రామంలో ఇరు వర్గాలపై ఉన్న నాయకులు జిల్లాస్థా యి పదవులే అనుభవిస్తున్నారు. అయినప్పటికీ గ్రామ మౌలిక వసతుల కోసం నేతల వద్ద ప్రస్తావిం చకపోవడం విశేషం. అదే గ్రామంలో నిర్వ వహించే చింతాడ వారపు సంత ఆశీల వసూళ్లలో ఊరంతా ఉమ్మడిగానే మిగులు శిస్తున్న పంచు కుంటారన్న ప్రచారం ఉంది. ఆదాయంలో అంతా ఒకటిగా ఉండి ప్రజలకు సౌకర్యాలు కల్పనలో ఎందుకు వివక్ష చూపు తున్నారు గ్రామస్తులకు ఎరుక. మున్సిపల్ అధికా రులు పలుమార్లు అభివృద్ధి పనులకు అంచనాలు రూపొందించినా ప్రతిపాదనల వరకు పోవడం లేదని తెలుస్తుంది. అటు శ్రీకాకుళం రోడ్డు ఇటు ఎఫ్ సి ఐ రోడ్డు గ్రామానికి ఇరువైపులా ఉండటం ఈ ప్రాంతంలో భూములకు అధిక ధరలు ఉండటంతో పెద్దలంతా పట్టణాల్లో జీవనం సాగిస్తున్నారు. గ్రామం కోసం పని చేసే పరిస్థితులు కనిపించడం లేదు అని తెలుస్తుంది. ఎప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు దృష్టి సారించి ప్రధాన మౌలిక సమస్య అయిన మురుగునీటి కాలు వలు శుభ్రం చేయటం తాగునీరు అందించడం వంటి అంశాలపై చర్యలు చేపట్టాలని స్థానికులు ముక్తకం ఠంతో కోరుతున్నారు.

పాఠశాలలు పునఃప్రారంభం 'నేడే'

విశాలాంధ్ర-చింతపల్లి : ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలు నేటి (జూన్12వ తేదీ) నుంచి పునః ప్రారంభం అవుతున్నాయని స్థానిక సహాయ గిరిజన సంక్షేమ అధికారిని (ఏటీడబ్ల్యావో) బలిరెడ్డి జయ నాగలక్ష్మి అన్నారు. పాఠశాలల పునఃప్రారంభం రోజునే ఆశ్రమ వసతి గృహ పాఠశాలలకు విద్యార్థులు శత శాతం హాజరు కావాలని సూచించారు. వేసవి సెలవులకు ఇళ్లకు వెళ్లిన విద్యార్థులను పాఠశాలలకు తీసుకుని వచ్చి అప్పగించ వలసిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందన్నారు. విద్యార్థుల ప్రగతి గురించి తల్లిదండ్రులు ఉపాధ్యాయులను అడిగి తెలుసుకోవాలని సూచించారు. విద్యార్థులు పాఠశాలలకు రెండు మూడు రోజులు ఆలస్యంగా రావడం వల్ల తరగతుల ప్రారంభానికి ఇబ్బందులు కలిగే పరిస్థితి ఉందన్నారు. ఈ నేపథ్యంలో విద్యార్థులు అందరూ పాఠశాలల పునఃప్రారంభం రోజునే పాఠశా లలకు హాజరు కావాలని స్పష్టం చేశారు. విద్యార్థు లు వచ్చిన వెంటనే వారికి విద్యార్థి కిట్లను అందజేయడం జరుగుతుందని, పాఠశాలలకు వచ్చిన వెంటనే విద్యార్థులకు వైద్య పరీక్షలు చేయిస్తామని చెప్పారు. విద్యార్థులకు ఈ నెల నుంచి ఫైన్ రైస్ తో మెనూ అమలవుతుందని, అదే క్రమంలో కాస్మోటిక్స్ కు సంబంధించి విద్యార్థులకు నగదు చెల్లించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థుల సౌకర్యార్థం ఆశ్రమ వసతి గృహాలు, తరగతి గదులు శుభ్రం చేయించి, సిద్ధంగా ఉంచాలని వసతి గృహ అధికారులను ఆమె ఆదేశించారు.

పిల్లలను సత్ పౌరులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత తల్లిదండ్రులదే

లిశ్రీ త్రిదండి దేవనాథ రామానుజ జీయర్ స్వామి

విశాలాంధ్ర-కొయ్యూరు : బిడ్డలను సత్పరులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యతను తల్లిదండ్రులు విస్మరించకుండా స్వీకరించాలని శ్రీశ్రీశ్రీ త్రిదండి దేవనాథ రామానుజ జీయర్ స్వామి పిలుపునిచ్చారు. మండలంలోని పెదమాకవరంలో నూతనంగా నిర్మించిన మోదకొండమ్మ తల్లి ఆలయాన్ని సందర్శించిన దేవనాథ స్వామీజీ భక్తులను ఉద్దేశించి కొద్దిసేపు ప్రసంగించారు. ప్రతి మనిషిలోనూ సత్వతమో రజోగుణాలు ఉంటాయని మన ఆహారపు అలవాట్లు నడవడికను బట్టి వాటి గుణగణాలు వర్తించ బడతాయన్నారు. ప్రతి ఒక్కరూ సాత్విక గుణాన్ని అలవర్చుకోవాలి అన్నారు. గిరిజన విద్యార్థుల సైతం ఆహారపు అలవాట్లను నియంత్రించుకుంటే వేద వేదాంగాలను సులువుగా అభ్యసించగలుగుతారన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో వివిధ సేవా కార్యక్రమాలు చేపడుతున్న దానధర్మ చారిటబుల్ ట్రస్ట్ వికాస తరంగిణి సేవలను కొనియాడారు. ఏజెన్సీ ప్రాంతంలో దానధర్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఇటీవల కృష్ణదేవిపేటలో నిర్వహించిన సామూహిక వివాహాలకు స్వయంగా చిన్న జీయర్ స్వామి హాజరుకావటం వారందరి పూర్వజన్మ సుకృతం అన్నారు. ప్రతి మనిషికి తిండి కన్నా త్రాగునీరు ఎంతో ముఖ్యమని అటువంటి రక్షిత మంచినీటిని ఏజెన్సీ ప్రాంతంలో అందించే దిశగా వికాస తరంగిణి ఆధ్వర్యంలో త్రిదండి స్వామీజీ సంకల్పించడం అభినందనీయమన్నారు. దీనిలో భాగంగానే గతంలో పాడేరులో ం క్ష త్ త్రాగునీటి వ ధ కాన్ని స్వామీజీ ఏర్పాటు చేయడం జరిగిందని,

అలాగే మన్యం వ్యాప్తంగా పలు ప్రాంతాల్లో ఏర్పాటుచేసి గిరి యువతకు స్వయం ఉపాధి కల్పించాలని లక్ష్యంతో ఉన్న ట్లు తెలిపారు. అన్యమతస్తుల మాయలో పడి మతమార్పిడి చెంది జీవితాలను నాశనం చేసుకోవద్దని హితబోధ చేశారు. అన్య మతస్తులైన బ్రిటిష్ వారిని అల్లూరి సారధ్యంలో గిరిజనులు ఎదిరించి పోరాడిన ఘన చరిత్ర ఈ ప్రాంతానికి ఉందని దాన్ని అలాగే కొనసాగించాలని పిలుపునిచ్చారు. మోదకొండమ్మ అమ్మవారికి పూజలు నిర్వహించి భక్తులకు ప్రసాదాన్ని అందజేశారు. మోదకొండమ్మ తల్లి ఆలయ ధర్మకర్త డివిడి ప్రసాద్ దంపతులను స్వామీజీ సత్కరించి ఆశీర్వదించారు. అలాగే నిధుల కొరతతో అసంపూర్తిగా ఉన్న ఆలయ నిర్మాణానికి పూర్తి సహాయ సహకారాలు అందజేస్తామని దానధర్మ చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధి రట్నాల సూర్య హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ ధార్మిక సంస్థల ప్రతినిధులు, పలువురు సర్పంచులు, మాజీ సర్పంచ్ లు, మహిళలు పాల్గొన్నారు.

లోకేష్ సమావేశం ఎంతోఉత్తేజాన్ని కల్పించింది

విశాలాంధ్ర-సీతానగరం: టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి , ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సోమవారం నాడు పార్వతీపురం నియోజకవర్గ క్రియాశీలకకార్యకర్తల సమావేశంలో తనకు పాల్గొనే అవకాశం రావడం,ఆయన ప్రసంగం కార్యకర్తలైనతమకు ఎంతో ఉత్తేజాన్ని, ఉత్సాహాన్ని కల్పించినట్లు మరిపి వల,సూరంపేటల టిడిపి నాయకులు బొంగు సురేష్,పోల శ్రీనివాసరావు, జక్కు ఫకీరునాయుడు, తాన్న సత్యనారా యణ, మాధ్రాపు యోగేశ్వరరావులు తెలిపారు. టీడీపీపార్టీగూర్చి లోకేష్ తెలియజేసిన అంశాలు, మాటలు ప్రసంగము కార్యకర్తలను ఎంతగానో ఆకట్టుకున్నట్లు తెలిపారు. పార్టీకోసం ప్రతి ఒక్కరు కార్యకర్తగా ఉండి కష్టపడాలని ఆయన మాటల్లో తెలియజేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. జాతీయ ప్రధాన కార్యదర్శి హెూదాలో ఉండడమే గాక రాష్ట్రంలో కీలకమైన మంత్రి అయినప్పటికీ అందరితో కలిసి మెలిసి సరదాగా లోకేష్ కలవడం అందరిని ఆశ్చర్యానికి గురి చేసిందన్నారు. ఈకార్యక్రమం వలన ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్రకు నియోజకవర్గంలో మంచిపేరు వచ్చినట్లు తెలిపారు. పార్వతీపురం నియోజకవర్గంలో మొదటిసారిగా లోకేష్ పర్యటన శతశాతంవిజయవంతం కావడంలో ఎమ్మెల్యే విజయ్ చంద్ర కృషి ఎనలేనిదన్నారు. విజయ్ చంద్ర ఆధ్వర్యంలో తామంతా కష్టపడి పని చేస్తున్నట్లు తెలిపారు.

క్షయ వ్యాధి ప్రాణాంతకం కాదు

దగ్గుతో కూడిన జ్వరం, ఆకలి మందగించడం వంటి లక్షణాలు క్షయ వ్యాధి సంకేతాలు.

ఆర్ వి నగర్ పి హెచ్ సి వైద్యాధికారిని డాక్టర్ సౌమ్య

విశాలాంధ్ర-చింతపల్లి : రెండు వారాలకు మించి ఎడతెరిపి లేని దగ్గుతో కూడిన జ్వరం, బరువు తగ్గిపోవడం తదితర లక్షణాలు ఉన్నట్లయితే క్షయ పరీక్షలు చేయించుకోవాలని రాఘవేంద్ర నగర్ (ఆర్ వీ నగర్) ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని డాక్టర్ సౌమ్య అన్నారు. బుధవారం చింత పల్లి - 2 సచివాలయం లో టీ బీ ప్రోగ్రాంలో భాగంగా,ముక్త భారత్- అభియాన్ భారత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో క్షయ వ్యాధిపై స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రెండు వారాలకు మించి దగ్గు, జ్వరం, ఆకలి మందగించడం, బరువు తగ్గడం వంటి లక్షణాలు ఉన్నట్లయితే టీ బీ పరీక్షలు చేయించు కోవాలని సూచించారు. క్షయ లక్షణాలు ఉన్నట్లయితే దగ్గర్లో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రా లలో పరీక్షలు చేయించుకోవాలన్నారు. అనంతరం టీ బీ నిర్ధారణ అయితే క్రమం తప్పకుండా మందులు వాడితే వ్యాది నయం అవుతుందని, ఈ మందులు పూర్తిగా ఉచితమని అన్నారు.ఈ కార్యక్రమంలో టీబీ సూపర్వైజర్ ప్రసాద్, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు..